RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 49 బుధవారం 01 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ
- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ
- ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర
- జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

**రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. - మిగతా 2 లో

## ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఆలమట్టిపై కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శ
- ప్రాజెక్టు ఎత్తు పెంపును ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని స్పష్టీకరణ
- న్యాయపోరాటం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి
- కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు






## హైదరాబాద్ కు కొత్త పోలీస్ బాస్

- బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్
- మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన కొత్త సీపీ
- నాలుగేళ్లుగా ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్
- హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ అయిన సీవీ ఆనంద్
- ఆనంద్ నుంచి అధికారికంగా బాధ్యతలు అందుకున్న సజ్జనార్

హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, - మిగతా 2 లో

## నన్ను ఏమైనా చేసుకోండి

### మా పార్టీ నాయకులను టార్గెట్ చేయొద్దు

- విజయ్ వీడియో సందేశం
- కరూర్ ఘటన తర్వాత తొలిసారి మీడియా ముందుకు విజయ్ వీడియో సందేశం రిలీజ్
- కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది
- సీఎం స్టాలిన్ మాపై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు
- తన హృదయం పూర్తిగా బాధతో నిండిపోయిందని టీవీకే అధినేత, నటుడు విజయ్
- కరూర్ తొక్కిసలాట ఘటన జరిగిన రెండురోజుల తర్వాత టీవీకే అధినేత, నటుడు విజయ్ తొలిసారి స్పందించారు



కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనతో తన హృదయం పూర్తిగా బాధతో నిండిపోయిందని టీవీకే అధినేత, నటుడు విజయ్ అన్నారు. తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదన్నారు. తన మనసు పూర్తిగా బాధతో నిండిపోయినట్లు ఆయన చెప్పారు. కరూర్ తొక్కిసలాట ఘటన జరిగిన రెండురోజుల తర్వాత టీవీకే అధినేత, నటుడు విజయ్ తొలిసారి స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఓ వీడియో విడుదల చేశారు. ఈ ఘటనలో తమ తప్పిదమేమీ లేకపోయినా డీఎంకే సర్కార్ తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని ఆయన విమర్శించారు. స్టాలిన్ ప్రభుత్వానికి ప్రతీకార వాంఛ ఉంటే తనను ఏమైనా చేసుకోవచ్చన్నారు. తమ పార్టీ నేతలను టార్గెట్ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. - మిగతా 2 లో


## ఆలయాలకు రూ.10 వేలు అర్చకులకు రూ.15 వేలు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- హిందూ ధర్మానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న ఆనం
- రాష్ట్రంలోని 5,600 ఆలయాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడి
- 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల ఉపకార వేతనం ఇస్తామన్న మంత్రి



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మానికి, సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 5,600 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూ ధర్మానికి సంబంధించిన హామీలను వేగంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మరిన్ని వివరాలు వెల్లడిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్చకులకు రూ.15 వేలు, దేవాలయాల్లో పనిచేస్తున్న - మిగతా 2 లో

## చెన్నైలో కలకలం



- 9 విదేశీ రాయబార కార్యాలయాలకు బాంబు బెదిరింపులు
- ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపిన ఆగంతుకులు
- బెదిరింపు మెయిల్స్‌లో సెంథిల్ బాలాజీ పేరు ప్రస్తావన
- అప్రమత్తమైన పోలీసులు.. కాన్సులేట్లలో ముమ్మర తనిఖీలు
- రాయబార కార్యాలయాల వద్ద భారీగా భద్రతా బలగాల మోహరింపు

చెన్నై మహానగరంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా తొమ్మిది విదేశీ రాయబార కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనతో తమిళనాడు పోలీసు విభాగం, భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి.మంగళవారం నాడు తేనాంపేటలోని అమెరికా కాన్సులేట్‌తో పాటు బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, శ్రీలంక వంటి మరో ఎనిమిది - మిగతా 2 లో

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం

- నిర్మలా సీతారామన్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు



ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ - మిగతా 2 లో

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పింఛన్లు వంటి అంశాలపై సీఎం టెలీకాన్ఫరెన్స్
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నేతలకు సీఎం ఆదేశం
- గత ప్రభుత్వం ట్రూ అప్‌తో బాదితే, మేం ట్రూ డౌన్‌తో తగ్గిస్తున్నామన్న చంద్రబాబు
- విద్యుత్ ఛార్జీల తగ్గింపు, సమర్థ నిర్వహణపై ప్రజలకు వివరించాలన్న సీఎం
- ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడి
- సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఓన్ చేసుకునేలా చూడాలని సూచన
- కూటమి పార్టీలు మరింత బలపడాలని నేతలకు పిలుపు



ప్రభుత్వం చేసే సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే, ప్రజల్లో ప్రభుత్వం పట్ల పాజిటివిటి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలతో మమేకం కావడమే కాదు, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.ప్రజా ప్రతినిధులు, నేతలు కేడరే పార్టీకి ప్రతినిధులు అని గుర్తు చేశారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహార శైలితో - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 01 - 10 - 2025

# సంపాదకీయం

## సేవకు ఎందుకు ప్రతిబంధకం..?




దేశంలోనే అత్యంత వెనుకబడి కరువుతో అల్లాడిన అనంతపురం జిల్లాలో కొన్ని దశాబ్దాల క్రితం రెండు ఆపన్న హస్తాలు కాంతిరేఖలై అక్కడి జీవితాల్లో వెలుగులు ప్రసాదించి జనం గుండెల్లో గూడుకట్టుకున్నాయి. అక్కడ ప్రసరించిన మానవతా కాంతి రేఖలు అక్కడే పరిమితంగా కాకుండా సరిహద్దులు చెరిపేసి వివిధ తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో సేవలందించాయి.అనంతపురం జిల్లా కేంద్రంగా ఈ ఘనమైన సేవలందించిన సంస్థల్లో మొదటిది విసెంటే ఫెర్రార్ మోంచో స్థాపించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ), రెండోది సత్యసాయి స్థాపించిన సత్యసాయి సేవా ట్రస్ట్‌లు.. ఎక్కడో స్పెయిన్ దేశంలో జన్మించి మారుమూల పల్లెలు గిరిజన, దళిత, బలహీన వర్గాల జీవితాల్లో సాధికారత పెంచాలని ప్రయత్నించి గత 56 సంవత్సరాలకు పైగా సేవలందించిన ఫెర్రర్ ఆర్డీటీకి కలిగిన అడ్డంకులను తొలగించేందుకు జరు గుతున్న జాప్యంపై ఆయా వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.విదేశీయులు నుంచి వచ్చే విరాళాలతో మన దేశాన్నే మాతృ దేశంగా భావించి సేవలందిస్తున్న ఆర్డీటీకి గత రెండు సంవత్సరాలుగా గ్రహణం ఏర్పడింది. విదేశీ నిధులతో నిర్వహిస్తున్న ఆస్పత్రుల నుంచి వచ్చే ఆదాయాన్ని ఫారిన్ కంట్రిబ్యూషన్ ఖాతాలో కాకుండా లోకల్ కంట్రిబ్యూషన్ (ఎల్.సీ) ఖాతాలో జమ చేయడం, ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు లేని ఇతర ఎన్జీవోలకు విరాళాలు ఇచ్చినట్లు తేలడంతోనే రెన్యువల్ నిలుపుదల చేసామని కేంద్రం పేర్కొంది. లోపాలను సరిదిద్ది సంస్థ సేవలను పరిగణలోనికి తీసుకుని వేగవంతంగా వారి సేవలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.స్పెయిన్‌లోని బార్సిలోనాలో 1920 ఏప్రిల్ 9 జన్మించిన విసెంటో ఫెర్రర్ 1952లో జెస్యూట్ మిషనరీగా భారతదేశానికి వచ్చారు. మహారాష్ట్రలోని మన్మాడ్‌లో రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ స్థాపించి అక్కడ పాఠశాలు స్థాపించడంతో పాటు 3వేల చిలుకు బావులు నిర్మాణంలో పాలు పంచుకొని వారి ఆకలి బాధలను తీర్చేందుకు కృషి చేశారు. 16 ఏళ్ల తర్వాత అనంతపురం జిల్లాలో అతని భార్య మాజీ జర్నలిస్ట్ అన్నే ఫెర్రీతో కలిసి 1969లో ఆర్డీటీని ఏర్పాటు చేశారు. ఒకవైపు దళిత గిరిజన బలహీన వర్గాల వారికి, గ్రామీణ మహిళలకు, రైతులకు సేవలందిస్తూనే మూడు ఆస్పత్రులు, 14 గ్రామీణ క్లినిక్‌లు, 1700 పాఠశాలలు, దాదాపు 30 వేలకుపైగా ఇళ్లు, 3వేల మొక్కలు నాటడానికి నిధులు సమకూర్చిన సేవా వృక్షం ఆర్డీటీ. సుమారు 2.5 మిలియన్లకు పైగా పేద ప్రజల జీవితాల్లో ఈ సంస్థ వెలుగులు నింపడానికి ఫెర్రర్ చేసిన అనితరమైన కృషే కారణం. 2009 జూన్ 19న ఆ మహనీయుడి మరణం తర్వాత కూడా ఈ సంస్థ గణనీయమైన సేవలందిస్తోంది.ఆర్డీటీకి పట్టిన గ్రహణం కారణంగా నష్టపోతున్నది ఈ దేశ వాసులు. పేదలు, అభాగ్యులతో పాటు 3 వేల మందికి పైగా ఉద్యోగులు.. వారి భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంది. ప్రతి ఏడాది సుమారు రూ.300 కోట్లను ఆర్డీటీ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంది. ఇప్పుడు నిధుల నిలుపుదలతో ఆస్పత్రులు, రుణాలు, స్కాలర్‌షిప్‌లు, విద్యార్థుల భవిష్యత్‌కు ప్రతిబంధకాలు ఎదురవు తున్నాయి. అనంతపురం జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో ఆర్డీటీ సేవలు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడటంతో వేలాదిమంది అభాగ్యులు రోడ్డెక్కుతున్నారు.సేవానిరతి, మానవతావాదంతో ఈ దేశ సౌభాగ్యం కోసం సేవ చేస్తున్న సంస్థల విషయంలో నిబంధనల పేరుతో నాన్చుడు ధోరణి ఏ మాత్రం క్షేమకరం కాదు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న ఏపీ ప్రభుత్వం ఆర్డీటీకి ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం హర్షణీయమైన పరిణామం. నిబంధనలు గాడి తప్పితే సరిదిద్దడంలో తప్పులేదు.. కానీ త్వరితగతిన స్పందించకపోతే అభాగ్యుల జీవితాలకు వెలుగు ఎక్కడ వస్తుంది? సేవ్ ..ఆర్డీటీ.

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం

నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు.అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

## ఆలయాలకు రూ.10 వేలు అర్చకులకు రూ.15 వేలు

నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున భృతిని కల్పిస్తున్నామని వివరించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో నాయీబ్రాహ్మణులకు సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించామని పేర్కొన్నారు.దేవాలయాల ఆస్తుల పరిరక్షణ తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. ఇందుకోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో హిందూ సంప్రదాయాలను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ ధర్మానికి సంబంధించి ఇచ్చిన హామీలలో ఇప్పటికే 98 శాతం పూర్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

## చెన్నైలో కలకలం

దేశాల ఎంబసీలకు ఆగంతకుల నుంచి ఈమెయిల్స్ అందాయి. ఆయా ఎంబసీ కార్యాలయాల్లో బాంబులు పెట్టామంటూ వచ్చిన ఈ హెచ్చరికలతో భద్రతా బలగాలు తక్షణమే రంగంలోకి దిగాయి.పది వేర్వేరు ఈమెయిల్ ఐడీల నుంచి డీజీపీ కార్యాలయానికి ఈ బెదిరింపు సందేశాలు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మెయిల్స్‌లో డీఎంకే మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పేరును, కరూరు తొక్కిసలాట ఘటనను ప్రస్తావించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.హెచ్చరికల నేపథ్యంలో, చెన్నై పోలీసులు నగరంలోని అన్ని కాన్సులేట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ప్రతి అంగుళం క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎంబసీల పరిసరాల్లో భద్రతా బలగాలను భారీగా మోహరించి, ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ప్రస్తుతానికి ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఇదే తరహాలో ముంబయి-ఢిల్లీ ఇండిగో విమానానికి కూడా బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఈ వరుస ఘటనల వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారణ జరుపుతున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచిందని చంద్రబాబు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందని తెలిపారు. పీక్ లోడ్‌లో కరెంట్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించామని వివరించారు. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందన్నారు.సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టామని తెలిపారు. సమర్థ పాలనకు, అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం 5,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని గుర్తు చేశారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి 33 వేల కోట్ల రూపాయలకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోందని తేల్చిచెప్పారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు 15 వేలు ఇస్తున్నామన్న చంద్రబాబు, ఈ కార్యక్రమంలో



ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలని, ఓనర్ షిప్ తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే ప్రజలు మనవైపే నిలుస్తారని అభిప్రాయపడ్డారు.ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమిగా ఉన్నాం, అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారని, అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని తేల్చిచెప్పారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఢిల్లీకి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్: అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు పారిశ్రామిక వేత్తలను సీఎం, లోకేశ్‌లు ఆహ్వానించనున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సదస్సు జరగనుంది. సాయంత్రం ఐటీసీ మౌర్యలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం భేటీ కానున్నారు. రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నట్లు తెలుస్తోంది.

# నన్ను ఏమైనా చేసుకోండి, మా పార్టీ నాయకులను టార్గెట్ చేయొద్దు




కరూర్ జిల్లాకు చెందిన టీవీకే నేతలపై పోలీసులు కేసులు పెట్టిన నేపథ్యంలో విజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు."కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. నాపై అమిత ప్రేమతో ప్రజలు ర్యాలీకి వచ్చారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తాను. వాస్తవానికి మేము ఏ తప్పు చేయకపోయినా, మాపై కేసులు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. వాస్తవానికి ఏం జరిగిందనేది ప్రజలకు తెలుసు. కరూర్ ప్రజలు నిజం చెప్పినప్పుడు, దేవుడే వచ్చి నిజం చెప్పినట్లుగా ఉంది. వాస్తవానికి నేను ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది.""సీఎం స్టాలిన్ మాపై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. నాపై కోపం, మా నాయకులపై చూపించవద్దు. మా నాయకులపై కేసులు పెడుతున్నారు. ఇది సరైంది కాదు. నేను ఇప్పటికే 5 జిల్లాల్లో ప్రచారం చేశాను. కానీ కరూర్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? నేను ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా, కానీ ఊహించని ఘటన జరిగింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం."ఇటీవల కరూర్‌లో జరిగిన టీవీకే ప్రచార ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి 41మంది మృతి చెందారు. మరికొందరు గాయపడిన విషయం తెలిసిందే! ఈ ఘటనపై తమిళనాడులో తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. దీనితో కరూర్ తొక్కిసలాట ఘటనపై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన ఇప్పటికే పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు బాధ్యుడిగా పేర్కొంటూ టీవీకే పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా మథియాళగన్, కార్యకర్త పౌన్‌రాజ్, యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై హత్యాయత్నం, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు.

**రాజకీయ బలప్రదర్శన వల్లే తొక్కిసలాట!**

మరోవైపు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. 'ర్యాలీ సెప్టెంబర్ 27 ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఆలస్యమైంది. ఉదయం 11 గంటలకే భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. మధ్యాహ్నం విజయ్ రావాల్సి ఉంది కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. వారికి ఆహారం, నీళ్లు అందలేదు. అంతేకాకుండా విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలు ప్రాంతాల్లో ఆగింది. వాటికి అనుమతి లేకపోవడం లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విజయ్‌కు వచ్చిన ప్రజలకు ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను టీవీకే అధినేతతో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది' అని పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్‌కు కొత్త పోలీస్ బాస్




ఇప్పటివరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్ నుంచి ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సజ్జనార్, సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు చేపట్టారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ బదిలీల్లో భాగంగా సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీగా నియమించారు.ఇంతకాలం నగర కమిషనర్‌గా సేవలందించిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన తన బాధ్యతలను సజ్జనార్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు



రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకు నేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది. ఈ రెండు అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం చేకూరిందని ఆయన అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యపై చర్చించేందుకు తాను మంగళవారం ఉదయం ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, కేంద్రం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కేంద్రమే కొనుగోలు చేయాలని కోరతామన్నారు.ఈ విషయంపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాములు, రైస్ మిల్లులు ధాన్యంతో నిండిపోయాయని, నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు తక్షణమే 300 రైల్వే రేక్స్ (గూడ్స్ రైళ్లు) కేటాయించాలని కూడా కేంద్రాన్ని అభ్యర్థిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

# ఓటర్లే లేరు మరి రిజర్వేషన్ ఎందుకు?

**మార్చాలని కలెక్టర్‌కు వినతిపత్రం**

**తక్కువ ఓటర్లు ఉన్న సామాజిక వర్గానికి రిజర్వేషన్ కేటాయించారని వాపోతున్న కామారెడ్డి జిల్లాలో పలు గ్రామాల ప్రజలు**

**గ్రామ అభివృద్ధి మందగిస్తుందని ఆవేదన**

**రిజర్వేషన్ మార్చాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం**




కామారెడ్డి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల కేటాయింపుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేటాయింపు విధానంపై జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు గ్రామాల్లో లేనప్పటికీ అదే సామాజిక వర్గానికే సర్పంచి, వార్డు స్థానాలను రిజర్వు చేశారని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో తమ గ్రామంలో ఎవరు ఎన్నికల బరిలో నిలుస్తారు ఎవరు గెలుస్తారు అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే పాలకవర్గం లేక తమ గ్రామ అభివృద్ధి అధోగతి పాలవుతుందని వాపోతున్నారు. అభివృద్ధి మందగిస్తుందని ఆవేదన : జిల్లా అధికారులు ఇటీవల గ్రామాల్లోని సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. కొన్ని సామాజిక వర్గాల వారు గ్రామంలో లేనప్పటికీ ఆ వర్గానికి సీటు రిజర్వు చేశారని, దీంతో పాలకవర్గ సభ్యులు కరవై నిధులు రాక అభివృద్ధి మందగిస్తుందని ఆగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో తక్కువ ఓటర్లు ఉన్న సామాజిక వర్గం వారికి రిజర్వేషన్ కేటాయించారని కొన్ని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గతంలో కేటాయించిన సామాజిక వర్గానికే మళ్లీ ఈ సారి కేటాయించారని మరికొన్ని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రిజర్వేషన్ మార్చాలని కలెక్టర్‌కు వినతిపత్రం : కామారెడ్డి జిల్లా పల్వంచ మండలంలోని ఓ గ్రామ సర్పంచి, ఎంపీటీసీ స్థానం రిజర్వేషన్లను వరుసగా గత 3 ఎన్నికల్లో ఒకే సామాజిక వర్గానికి కేటాయించారు. ఈ ఏడాదీ అదే వర్గానికి రిజర్వు అయ్యాయి. దీంతో రిజర్వేషన్లను మార్చాలని ఆ గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. జిల్లాలోని మరికొన్ని గ్రామాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.

**కొన్ని ఉదాహరణలు :** పెద్దకొడప్‌గల్ మండలం చావనితండా సర్పంచి స్థానాన్ని ఎస్సీ మహిళకు రిజర్వు చేశారు. అక్కడ 8 వార్డులు ఉండగా 4 వార్డులను బీసీలకు, మరో 4 వార్డులను ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించారు. ఇక్కడ అసలు ఎస్సీ ఓటర్లే లేరు. దీంతో చావనితండాలో ఎస్సీలు ఎవరు పోటీచేస్తారు ఎవరు గెలుస్తారు అనే ప్రశ్నలు వస్తున్నాయి.నస్రుల్లాబాద్ మండలంలోనూ ఇదే పరిస్థితి. ఈ మండలంలోని అంకోలు గ్రామ సర్పంచి స్థానాన్ని ఎస్టీలకు కేటాయించారు. అక్కడ కూడా ఒక్క ఎస్టీ ఓటరూ లేరు. ఇలాంటి స్థానాల్లో వేరే సామాజిక వర్గానికి కేటాయించడం ఉత్తమమని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ఆ స్థానాల్లో ప్రత్యేకాధికారుల పాలనే గతి :** 2019లో జరిగిన సర్పంచి ఎన్నికల్లో పెద్దకొడప్?గల్ మండలం కాటేపల్లి తండా సర్పంచి స్థానాన్ని ఎస్సీకి కేటాయించారు. ఆ సామాజిక వర్గ ఓటర్లు లేకపోవడంతో కాటేపల్లి తండాకు ఎన్నికలు నిర్వహించలేదు. ఫలితంగా ఐదేళ్ల పాటు అక్కడ ప్రత్యేకాధికారుల పాలనే సాగింది. ఇప్పుడు తమ గ్రామాల్లోనూ ఆ గ్రామ పరిస్థితే ఏర్పడుతుందేమోనని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఆయా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల మేరకు రిజర్వు చేసినట్లు పేర్కొంటున్నారు.

# అవకాశం ఇస్తే పోటీలో ఉంటా

## పెనుక పురుషోత్తం



**గంగారం, తెలంగాణ సేన :** జడ్పిటిసి జనరల్ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో కాంగ్రెస్ పార్టీకి నిరంతరంగా సేవలందిస్తు.. ఉమ్మడి మండలంలో గిరిజనులను గిరిజనేతరులను కాంగ్రెస్ పార్టీని బలోపేతంచేసిన .. అందరి సుపరిచితుడైన పెనుక పురుషోత్తం, గంగారం మండలం లో మంత్రి సీతక్క అవకాశం ఇస్తే జడ్పిటిసి బర్లో ఉంటానని తెలిపారు. NSUI విద్యార్థి సంఘం నాయకునిగా, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల నాయకునిగా, గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెనుక పురుషోత్తం ఎన్నో ప్రజలకు సేవలు చేసిన అనుభవం ఉంది. బిఆర్ఎస్, బీజేపీ, పార్టీ విప్లవ పార్టీలో ఒత్తిడికి ఎదురు నిలబడి పార్టీని బలోపేతం చేశాడు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు సంపాదించాడు. మంత్రి సీతక్క అవకాశం ఇస్తే గంగారం మండలం నుండి జెడ్పిటిసి గెలుస్తానని అన్నారు

# వలసవాదులకు చోటు లేదు



**గంగారం తెలంగాణ సేన :** గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలనలోని మహబూబాబాద్ జిల్లాలో అన్ని మండలాల్లో టిఆర్ఎస్ జడ్పిటిసి, ఎంపిటిసి లను గెలుపొందినప్పటికీ గంగారం మండలంలో ఏ ఒక్క సీటు వాళ్లకు దక్కకుండా పటిష్టమైన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండాని గంగారం గడ్డపై రెపరెపలాడిచ్చిన నాయకత్వం ఉన్న ఈ గడ్డపై వలసవాదులకు అవకాశం ఇయ్యం ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేయకూడదని గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన నాయకత్వం ఉందని ఇక్కడ ఎగిరేది కాంగ్రెస్ జెండా దీంట్లో ఎలాంటి అతిశయోక్తి లేదని గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు అన్నారు.

# జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**రాంనగర్, సెప్టెంబర్ 30, తెలంగాణసేన :** జనహిత సేవా ట్రస్ట్, భారత సత్య సంఘం, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాంనగర్ లోని హరినగర్ అబ్బ సాయి అపార్ట్ మెంట్ వద్ద అమ్మవారి మండపం ఎదురుగా జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ మోకాలు, నడుము నొప్పుల ఉపశమనం కోసం ఎక్సర్సైజ్ లను చూపించారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శి బాల భారతి, క్యాంపు కో ఆర్డినేటర్ లు బి. నర్సింగ్ రావు, జే. విక్రమ్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపాల దర్శనం...

## బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (తెలంగాణ సేన) :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ మరియు ఆవునూరు గ్రామాలలో వివిధ మండపాలలో కొలువుతీరిన అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదులు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తదనంతరం వివిధ సంఘాల యూత్ సభ్యులు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ మిస సంజీవ్,అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, కోలా కృష్ణ,వరి వెంకటేష్,గూడెం మల్లేశం, రవి, మహేష్, రాజు,రాజేష్, కార్యకర్తలు వివిధ సంఘాల యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిస్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి


## కలెక్టర్ హరిత

### స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులకు ఎంసీసీపై శిక్షణ



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (తెలంగాణ సేన) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అధికారులకు సూచించారు.

# రైతులకు బీమా తప్పనిసారి




**ముధోల్: 23జనవరి (తెలంగాణ న్యూస్) :** ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేసే రైతులకు బీమా తప్పనిసారిగా చేసుకోవాలని పీఏసీఎస్ సీఈవో సాయరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని పీఏసీఎస్ కార్యాలయంలో ఇటీవలే ప్రతిభ, రుక్మవ్వ లు మరణించారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులు పంట రుణాల తీసుకోని, ఎన్ఐసి బీమా కింద సంవత్సరానికి రూ.803 చెల్లించాలన్నారు. బీమా కుటుంబా నికి ఎంతో భరోసాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రీచా రాణి, సీఈవో నాగేశ్వరరావు తోపాటు తోపాటు తదితరులున్నారు.

# వృద్దులకు చేయుత నివ్వడం, ఆదరించడం ఖచ్చితమైన బాధ్యత

**(ప్రపంచ వృద్యాప్య దినోత్సవం సందర్భంగా )**



పుట్టివాళ్లెవరైనా వృద్దులుగా మారడం తప్పదు అనే సత్యాన్ని గ్రహించకుండా వృద్ధులను హింసించడం, ఇతర వేధింపులకు గురి చేయడం, ఆ వృద్ధుల కష్టార్జితాన్ని స్వాధీనం చేసుకొని వాళ్ళను రోడ్లపైన వదిలేయడం లాంటి విపత్కర పరిస్థితులు నేడు అధికం అయ్యాయి. వృద్ధుల పట్ల గౌరవం చూపడం విధేయతను చాటుకోవడమే, ఆస్తులు ఇవ్వలేదని, ఆస్తులు సంపాదించలేదని చులకనగా చూడడం, అసహ్యించుకోవడం , వాళ్ళ బాగోగులపట్ల నిర్లక్ష్యం వహించడం చట్టరీత్య నేరమే అవుతుంది, మానవత్వాన్ని మంటగలపడమే అవుతుంది. మరికొందరు కనిపెంచిన తల్లిదండ్రులను రోడ్ల పక్కన అనాధలుగా వదిలేసి వెళ్తున్న సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. భవిష్యత్తు వాళ్ళు వృద్ధులవుతారనే విషయాన్ని మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. వృద్ధులను చేరదీయాల్సిన మానవత్వాన్ని ఆస్తులు, అంతస్తులు, పంపకాలలో కాలగర్భంలో కలిపేస్తున్న సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది, వృద్ధుల చేతికర్రలా బాధ్యతను తీసుకోవాలి, మేమ్మునము అనే విధంగా వారిని సంరక్షించడం మానవీయకోణంలో సాగాలి. వృద్దులుగా మారినవారికి చేయుత నివ్వడం కనీసభాధ్యతగా చిన్నప్పటి నుంచే నేర్చుకోవాలి, నేర్పించాలి, వయస్సై పైబడ్డాక ఆలోచనలు వివిధరకాలుగా రూపాంతరం చెందుతాయి. జ్ఞాపకశక్తి మంగడించదవం వలన వాళ్ళు చేసే చిన్న చిన్న పనులు ఇబ్బందికరంగా మారొచ్చు, మాట్లాడే మాటలు చిరాకును కలిగించేలా ఉండొచ్చు, కానీ వాళ్ళ మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవలసిన విచక్షణ ఉండాలి, వృద్ధుల చేష్టలు చిన్నపిల్లలను పోలి ఉంటాయి, వారిని చిన్నారులుగా చూస్తూ , వాళ్ళ గౌరవం తగ్గకుండా వారికి మారుతున్న జీవనశైలికి తినే ఆహారం గురించి, వ్యాయామము గురించి ఎప్పటికప్పుడు చెప్తూ వాళ్లలో మార్పును తీసుకవచ్చేలా చేసే పనులు, మాట్లాడే మాటలు ఉండాలి, అప్పుడే వారి మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది, వాళ్ళ ఆలోచనలకూ, పనులకు భంగం కలిగించకుండా ఉండగలితే వాళ్లకు ఎలాంటి రుగ్మతలు దరిచేరవు, ఆరోగ్యంగా ఉంటారు. వాళ్ళు తీసుకునే ఆహారం విషయాలలో అధిక ఫైబర్ కలిగిన ఆహారాలు ఇవ్వడం, వేయించిన ఆహారాలకు దూరంగా ఉంచడం, విటమిన్ డి-ఫోర్టిఫైడ్ పానీయాలు, హైడ్రేటింగ్ ద్రవాలు తాగించడం, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకం మారుతాయి. వృద్ధులను పట్టించుకోకపోతే వారి ఆస్తి పొందే అర్హత, అనుభవించే హక్కు లేదని భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది, వృద్ధుల పట్ల వేధింపులు ఎవ్వరు చేసిన చట్టరీత్య కచ్చితమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. అయినా వృద్ధుల హక్కుల గురించి వృద్దులకు ఇప్పటికి అవహగానా లేకపోవడం బాధాకరమైన విషయం, వృద్ధుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది. వృద్దులకు కల్పిస్తున్న రాయితులు, వారికి ఇస్తున్న ప్రాముఖ్యత వారికి తెలియజేయాల్సిన బాధ్యత యువత, స్వచ్ఛంద సంస్థలపైనా ఉంది. వృద్ధుల కోసం ప్రభుత్వం ఒక టోల్ నెంబర్ కేటాయించి వారి ఫిర్యాదుల పట్ల ఎప్పటికప్పుడు నిరంతరం వాళ్ళ సమస్యలను తెలుసుకొని, తగిన చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ చేయగలిగితే వృద్దులకు భరోసా లభిస్తుంది, వారి జీవనప్రయాణం సురక్షితంగా కొనసాగుతుంది.వృద్దులకు చేయుత నివ్వడం, ఆదరించడం ఖచ్చితమైన బాధ్యత

# జడ్పిటిసి బరిలో రాహుల్ కిరణ్ చంటి

-రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం

- యువత అండతో ముందుకు

-పార్టీలకు అతీతంగా చంటి కే మద్దతంటున్నా పార్టీ శ్రేణులు

-గెలిపించుకుంటామంటున్న మునిపల్లి బిఆర్ఎస్ నాయకులు.



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (తెలంగాణ సేన న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆశావాహులు అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ, సంగారెడ్డి జిల్లా మునిపల్లి జడ్పిటిసి ఎస్సీ జనరల్ రిజర్వ్ కావడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు బరిలో నిలవడానికి రంగం సిద్ధమవుతోంది.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిష పోటీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోదరుడు చంటి రాహుల్ కిరణ్ కూడా మునిపల్లి జడ్పిటిసి బరిలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఆయన స్థానిక బిఆర్ఎస్ నాయకులకు తాను పోటీ చేయనున్నట్లు తెలియజేసినట్టు సమాచారం.

**యువతకు ప్రోత్సాహం..**

వ్యాపార రంగంలో కొనసాగుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ రాహుల్ కిరణ్ యువతకు ప్రోత్సాహం అందిస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పలు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు.

**స్థానిక మద్దతు..**

పార్టీలకు అతీతంగా రాహుల్ కిరణ్ కు మద్దతు పెరుగుతోందని స్థానిక శ్రేణులు చెబుతున్నారు. "యువత మనవాడు, సేవా మనసున్న వాడు" అంటూ ఆయనకు బలమైన అండగా నిలుస్తామంటున్నారు. మునిపల్లి బీఆర్ఎస్ నాయకులు ఆయన గెలుపు ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసీల ఆరాధ్య దైవం భీమన్న ఆలయం ఆక్రమణ యత్నం

## గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ హెచ్చరిక!

**నిర్మల్ :సెప్టెంబర్ 30:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా, మమడ మండలం, పోతారం గ్రామంలో ఆదివాసి నాయక పోడ్ తెగకు చెందిన ఆరాధ్య దైవం భీమన్న ఆలయాన్ని గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం, ఆదివాసులపై దాడి చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ముత్తాతల కాలం నుండి నాయకపోడ్ తెగకు చెందిన ఆదివాసులు పూజలు నిర్వహిస్తున్న తమ కులదేవత భీమన్న ఆలయాన్ని గుంజుకోవడం తమ సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేయడమే అవుతుందని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ దౌర్జన్యంపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని గోడం గణేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది.

**తక్షణ చర్యలు లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన**

ఫిర్యాదు చేసినప్పటికీ, జిల్లా ఎస్పీతో పాటు ఎస్సై, కలెక్టర్లకు విన్నవించినా అధికారులు ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కనీసం చర్యలు తీసుకోలేదని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద క్రిమినల్ చర్యలు తీసుకొని, వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

లేకుంటే, జిల్లా వ్యాప్తంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. అంతేకాకుండా, వారం రోజులలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**సంఖ్యాబలంతో దౌర్జన్యం - రాజకీయ నాయకుల మద్దతుపై అభ్యంతరం**



గ్రామంలో సంఖ్యాబలం ఎక్కువ ఉందని చెప్పి, తక్కువ ఉన్న అమాయక ఆదివాసులపై ఈ దౌర్జన్యం చేస్తున్నారని, రూ. 40 వేలకు పైగా కట్టిపించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోడం గణేష్ ఆరోపించారు. ఈ దాడులు చేస్తున్న గిరిజనేతరులకు కాంగ్రెస్, బీజేపీ వంటి రాజకీయ పార్టీల వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒక గ్రామంలో ఓటు బ్యాంకు ఉందని రాజకీయ నాయకులు వారికి మద్దతిస్తే, ప్రతి విలేజ్‌లో ఉన్న ఆదివాసులు తిరగబడక తప్పదని హెచ్చరించారు. ఓటు బ్యాంకు కోసం మెజారిటీ చూసి మురిసిపోవద్దని, ఆనాడు పాండవులు-కౌరవుల మధ్య జరిగిన యుద్ధంలో ఎవరు గెలిచారో గుర్తు చేసుకోవాలని సూచించారు.

**పోలీసులు నిమ్మకు నీరెత్తడంపై మండిపాటు**

ఈ విషయంపై జిల్లా ఎస్పీ, ఎస్సై, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కనీసం నిందితులపై చర్యలు తీసుకోలేదని గోడం గణేష్ మండిపడ్డారు. చివరకు తుడుం మోగిస్తే తప్ప అధికారులు వినే పరిస్థితి లేదని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ క్రింద అరెస్టు చేయాలని, లేకుంటే నిర్మల్‌లో పెద్ద ఎత్తున తుడుం మోగుతుందని హెచ్చరించారు. అమాయక ఆదివాసులను అదును చూసుకొని అగ్రకులస్తులు ఈ విధమైన దాడులు చేయడం అన్యాయమని, ఈ దాడిని రాజకీయ నాయకులు సమర్థించడం తగదని ఆయన గట్టిగా ఖండించారు.

**పోలీసుల దర్యాప్తుకు డిమాండ్**

మండలంలోని ప్రతి గ్రామంలో, గూడెంలో భీమన్న దేవుడిని ఎవరు పూజిస్తారో పోలీసులు దర్యాప్తు చేసి తెలుసుకోవాలని, ఆ తరువాతే నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. పుట్టుక నుంచి చెట్లు, గుట్టల వెంట ఉంటూ తాము నిలుపుకున్న దేవుళ్ళపై గిరిజనేతరులు ఈ విధమైన దాడులు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. పోలీసులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే నిర్మల్‌లో తుడుం మోగుతుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, అధ్యక్షులుఅత్రం గణపతి. సురపు సాయన్న మాజీ సర్పంచ్, గుమ్ముల శ్రీనివాస్, పోతరాజు శ్రీనివాస్, బోర్ర భీమేష్, భీమేష్, సుంచు రామకృష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ వారి మండపాలను దర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...





**చందుర్తి, సెప్టెంబర్ 30 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శరన్నవరాత్రుల సందర్భంగా హిందూ వాహిని వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. రుద్రంగి మండల కేంద్రంలో పలు దుర్గ దేవి అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శ్రీ బోస్లే నారాయణరావు పాటిల్



**భైంసా:సెప్టెంబర్ 30: తెలంగాణ సేన న్యూస్. :** భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ 18 చెక్కులను దాదాపు ఆరు లక్షల రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లె నారాయణరావు పటేల్ గారూ మరియు వారితో పాటు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే గారు రామచంద్ర రెడ్డి , కుబిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసీరుద్దీన్ , తనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుండ్లిక్ , ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి , సీనియర్ నాయకులు బంక బాబు మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గారు. మరియు తదితరులు పాల్గొన్నారు.

# చించాల గ్రామంలో దుర్గా దేవి వద్ద మహా హెూమం



**ముధోల్:సెప్టెంబర్ 30:తెలంగాణ సేన న్యూస్. :** ముధోల్: మండలంలోని చించాల గ్రామంలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద బసవరాజు పురోహితుని ఆధ్వర్యంలో మహా హెూమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామంలో పంటలు బాగా పండాలని అలాగే సుఖశాంతులతో ఉండాలని ఈ మహా హెూమ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని యూత్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎర్రవరం గ్రామంలో దుర్గాభవానీకి ప్రత్యేక పూజలు



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని ఎర్ర వరం గ్రామంలో దుర్గా భవానీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డి , ఆందోల్ మాజీ ఎంపీపీ బాలయ్య , టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు లింగా గౌడ్, మండలంలోని తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ నాయకులు భవాని భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు గెలిపి లక్ష్యంగా పనిచేయాలి



: **తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:** నిన్న జరిగిన మిడ్జిల్ మండల కేంద్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్. బి జె వై ఎమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి పాల్గొని ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు పోటీ చేసే గెలుపే దిశగా ముందుకు సాగుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు. ప్రజలకు వివరించి మన ప్రణాళిక వ్యూహాలను రచించుకోవాలని. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ రకంగా అవినీతి పనులకు పాల్పడిన జనాలకు వివరించాలని అన్నారు. కావున టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలక్షన్ లో పోటీ చేసే నైతికకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు లేదా కనుక ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ఆమె నెరవేర్చకుండా ఏ విధంగా వైఫల్యం చెందిందో ప్రజలకు వెల్లడించాలని. ఇంటింటికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వాసుదేవు శేఖర్ నరేష్ మండల ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డి దామోదర్ రెడ్డి ఆంజనేయులు బేగం శేఖర్ రెడ్డి శేఖర్ బుచ్చయ్య వెంకటయ్య రామకృష్ణ దేవేందర్ ఆంజనేయులు గణేష్ అరుణ్ రాములు తదితరులు పాల్గొన్నారు

## బహదురుపల్లి లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**సెప్టెంబర్ 30 తెలంగాణ సేన న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గ మాత ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు దేవి ఆశీస్సులతో ,ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ప్రసాదించాలని ప్రార్థించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి %ా% దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. లిప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురంలో పోలీసు తనిఖీలు షురూ..!

### 50 వేల రూపాయల వరకే అనుమతి!

### సంస్థాన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్





**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 30:- (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఆకస్మితంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. ఈ రోజు సంస్థాన్ నారాయణపురం ప్రాచీన శివాలయం దగ్గర పోలీసులు తనిఖీలు చేపట్టనున్నారు. నిన్నటి నుంచే పోలీసు అధికారులు జాతీయ రాష్ట్ర జిల్లా రహదారులపై వాహనాలను సోదాలు చేపట్టారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50,000 నగదు మాత్రమే తీసుకువెళ్ళేందుకు అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ ఉండాలంటే.. సరైన పత్రాలు చూపించాలి లేకపోతే దానిని పోలీసులు సీల్ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. అదే ఎక్కువగా ఉంటే ఎన్నికల అధికారులు ఆదాయ పన్ను జీఎస్టి అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. అత్యవసరమైన వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తల్లో నగదు తీసుకువెళ్ళేవారు సరైన ఆధారాలు దగ్గరుంచుకొని అధికారులకు చూపాలి. తనిఖీల సమయంలో చూపలేకపోయినా తర్వాత ఈ పత్రాలను సమర్పిస్తే జప్తు చేసిన డబ్బును తిరిగిస్తారు సంస్థాన్ నారాయణపురం సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్ తెలిపారు.

## కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా బిట్ల శ్రీనివాస్ ?!

### మంత్రి సీతక్క ఆదేశాలు ఇస్తే.. వారి ఆశీస్సులతో బరిలో...

### ఎన్నికల పోటీలో నిలబడే ఓకే ఒక్క అవకాశం ఇవ్వగలరని అధిష్టానం కు వినతి.



**కొత్తగూడ తెలంగాణ సేన న్యూస్:** : రానున్న స్థానిక ఎన్నికల్లో బిసి జనరల్ రిజర్వేషన్ జెడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి సీతక్క వారు ఆదేశాలు ఇచ్చినట్లయితే బరిలో ఉంటానని "వ్యవసాయ రైతు " కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండం క్లస్టర్ బిట్ల శ్రీనివాస్ తెలిపారు. వారు గత 25 సంవత్సరాలుగా.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా.. మండల ప్రధాన కార్యదర్శిగా.. క్లస్టర్ ఇంచార్జి గా పార్టీలో క్రమశిక్షణ కలిగి ఉండి అధిష్టానం మేరకు పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని కార్యకర్తలు మరియు ప్రజల మన్ననలు పొంది అందరికీ సుపరిచితుడు ఒక అన్నగా తమ్ముడిగా అందరిని చిరునవ్వుతో పలకరిస్తూ... వెన్న అంటూ ఉండి నిలబడిన వారు.. కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చినవారు. మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ... పార్టీ అధ్యక్షులు సూచనల మేరకు వారి ఇచ్చిన పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయుటలో వారికి వారే సాటి. గత కొన్ని ఏళ్లుగా ఆశావాహులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో ఎన్ని ఒడిదుడుకులైన నేనున్నా అంటూ.. కాంగ్రెస్ జెండా మోసిన ఘనుడు. మంత్రి సీతక్క ఆశీస్సులతో ఇటీవల క్లస్టర్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి శ్రీకారం చుట్టారు ప్రధాన రహదారులు , మంచినీటి సౌకర్యం, గ్రామాలలో సిసి రోడ్లు, శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం కు అభివృద్ధి పనులు భక్తులకు సేద తీర్చడానికి రేకుల షెడ్లు స్నానపు గదులు గుండం చెరువుకు అభివృద్ధి పనులు మంచినీటి సౌకర్యం..గ్రామాలలో విద్యుత్తు వెలుగులను అందించారు ఇటీవల ప్రయాణికుల కష్టాలను మంత్రి సీతక్కకు తెలిపి ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించి "శభాష్ శీనన్న " ప్రజల మెప్పు పొందారు .. మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశమిస్తే కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో నిలబడి విజయాన్ని కానుకగా ఇస్తానని తెలిపారు గత కొన్ని ఏళ్లుగా.. నిస్వార్థంగా పార్టీ సేవలు చేసిన సంగతి విధితమే కష్టపడ్డా కార్యకర్తకు ఈ అవకాశాన్ని తప్పకుండా ఇవ్వగలరని గత 25 ఏళు ్లగా పార్టీ కార్యకర్తల కోసమే త్యాగం చేసి అవకాశం వచ్చిన స్థానిక ఎన్నికల్లో నిలబడిన దాకాలు లేవు... ఒకే ఒక అవకాశం ఇవ్వాలని మంత్రి సీతక్క ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నా బిట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

## రంగారెడ్డి కలెక్టరేట్ లో స్థానిక ఎన్నికల సమావేశం



**రంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వద్ద జెడ్పిటిసి ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ముఖ్య సమావేశం జరిగింది. ఆల్ పార్టీస్ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, గారితో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ



**ముధోల్ సెప్టెంబర్30 (తెలంగాణ సేనాన్యూస్) :** పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు. మంగళవారం బైంసా పట్టణం లోని పార్టీ కార్యాలయంలో ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన చాకలి భోజవ్వకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీని, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, ముధోల్ బ్లాక్ అధ్యక్షులు ముత్యం రెడ్డి తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు...





**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 30 (తెలంగాణ సేన) :** తెలంగాణలో సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను సిరిసిల్ల పట్టణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, మహిళల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ ఈ పండుగ ప్రకృతితో మమేకమై పర్యావరణ పరిరక్షణకు ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తుంది పూలతో బతుకమ్మను తీర్చిదిద్దడం, సామూహికంగా పాటలు పాడుతూ నృత్యం చేయడం తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆనందానికి నిదర్శనం.

## తండ్రి జ్ఞాపకార్థం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 29 :** జమ్మికుంట బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థలోని అనాధ వృద్ధులకు మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన మోటపోతుల దేవేందర్ జ్ఞాపకార్థం ఆయన ఏడవ వర్ధంతి రోజున కుమారుడు ఉజ్వల్ మంగళవారం రోజున 5000 రూపాయల విరాళాన్ని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అనాధ పిల్లలు, అనాధ వృద్ధులకు ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయమని కుటుంబ సభ్యులను అభినందించి, శాలువాతో సత్కరించారు.

## ప్రమాదశాత్తు రైతు మృతి

**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** వ్యవసాయ పొలంలో పనికి వెళ్తూ ప్రమాదవశాత్తు రైతు మృతి చెందిన ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రావుల బాలస్వామి (38) మంగళవారం రోజు వారీగా కూలి కోసం గ్రామంలో ఓ రైతు పొలంలో పంట చేనుకు పంపుతో పిచికారి మందు కొట్టేందుకు వెళుతుండగా ప్రమాద లో చేనులో పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతునికి భార్య. ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు ఈ ఘటన స్థలానికి స్థానిక పోలీసులు పరిశీలించి పంచన మన నుంచి పోస్టుమార్టం తరలించారు ఘటనపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## మర్కుక్ మండలం బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుంది

### - సాయిరెడ్డి రాంరెడ్డి

### బిజెపి మండల స్థాయి సాధారణ సమావేశం



**తెలంగాణసేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బిజెపి సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకుడు సింగం సత్తయ్య, మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జై కేతనం ఎగురవేస్తుందని, ప్రజలు బిజెపి వైపు ఉన్నారని, మండలంలో అత్యధిక స్థానాలు బిజెపి కైవసం చేసుకుని జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తతలు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ :** సంగారెడ్డి జిల్లా, వట్టిపల్లి మండలంలోని పల్వట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అగపు సుభాష్ ని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. ఐదు రోజుల క్రితం సుభాష్ కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మండల నాయకులు శివాజీ రావు, అశోక్ గౌడ్, సుభాష్ గౌడ్, మారుతి రావు, మధు, శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, మల్లయ్య, వీరేశం, బాలాజీ రావు, ప్రకాష్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవం

### : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు....



**సెప్టెంబర్ 30 తెలంగాణ సేన న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని జంట సర్కిళ్లైన కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాలలో దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆయుధ పూజ అంటే పనిముట్లకు పూజ మాత్రమే కాదు, మన కర్తవ్యానికి, సేవా భావానికి గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవచేయదని సిద్ధం


### - గిల్క బాల నరసయ్య



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నర్సన్నపేట గ్రామానికి చెందిన ఎస్సీ సీనియర్ నాయకుడు గిల్క బాల్ నరసయ్య అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, నరసన్నపేట గ్రామానికి సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ రావడం సంతోషంగా ఉందని, గ్రామ సేవ చేయడానికి నాకు ప్రజలు అవకాశం కల్పిస్తే, సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరితో కలిసి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చే విధంగా సాయశక్తుల కృషి చేస్తానని అందరూ నాపై దయవుంచి నాకు సహకరించాలని కోరారు.

## చేబర్తి లో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### దుర్గామాత విగ్రహ దాతను సన్మానించిన బబ్బూరు రాందాస్ గౌడ్



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం అమ్మవారిని దర్శించు కున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్, ఈ సందర్భంగా విగ్రహ దాత కొంతం కనకరాజు ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా రాందాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని చేబర్తి లో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభిందనీయం అని యువత దైవభక్తి కలిగి ఉండాలని కోరుకుంటూ అమ్మ దయతో అందరూ బాగుండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మాకర్ రావు, నాయకులు బబ్బూరి రాములు గౌడ్,బబ్బూరి నర్సింలు,చిన్ని కృష్ణ,భాను, మహేష్,నాగరాజు,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు


# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టితీరుతాం: కేటీఆర్

**కాంగ్రెస్ పార్టీ అభయహస్తం**
**పేదప్రజల పాలిట భస్మాసురహస్తం**
**ఎన్నికలేవైనా ఎగిరేది మాత్రం**
**బీఆర్ఎస్ పార్టీ జెండానే**
**నీరో చక్రవర్తిలా రేవంత్‌రెడ్డి పాలన**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**బీఆర్ఎస్‌లోకి జూబ్లీహిల్స్ టీడీపీ సీనియర్**
**నేత ప్రదీప్ చౌదరి**
**కేటీఆర్, రమణ సమక్షంలో చేరిక**



కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన బాకీ కార్డు ఉద్యమం రేవంత్ సర్కారు భరతంపట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గల్లీ ఎన్నికలైనా ఢిల్లీ ఎన్నికలై నా గెలిచేది బీఆర్ఎస్సేనని, ఎగిరేది గులాబీ జెండాయేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన బాకీ కార్డు ఉద్యమం రేవంత్ సర్కారు భరతంపట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) పేర్కొన్నారు. గల్లీ ఎన్నికలైనా ఢిల్లీ ఎన్నికలై నా గెలిచేది బీఆర్ఎస్సేనని, ఎగిరేది గులాబీ జెండాయేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పా రు. 15రోజుల కిందట గద్వాలకు వెళ్లినప్పుడు, మొన్న అచ్చంపేటకు వెళ్లినప్పుడు ఎక్కడా చూసినా ఇదే వాతావరణం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. రానున్న స్థానిక, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గులాబీ ప్రభంజనం ఖాయమని జోస్యం చెప్పారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన ప్రదీప్‌చౌదరి తన అనుచరులతో కలిసి సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సా దరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఓట్లకోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చిందని మండిపడ్డారు. వాటిని 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు నట్టేట ముంచుతున్నదని ధ్వజమెత్తారు. నాడు ఓట్ల కోసం విడుదల చేసిన అభయహస్తం మ్యానిఫెస్టో కాంగ్రెస్ పాలిట భస్మాసురహస్తంగా మారనున్నదని హెచ్చరించారు. బీఆర్ఎస్ విడుదల చేసిన బాకీ కార్డే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ పతనాన్ని శాసిస్తుందని స్పష్టం చేశారు.ఊహాజనిత నగరాన్ని ఉద్ధరిస్తారా?వరదలు సహా అనేక సమస్యలతో హైదరాబాద్ నగర ప్రజలు ఆగమవుతుంటే ముఖ్యమంత్రి మాత్రం కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఉన్ననగరంలోచెత్తతీయడం, వీధిదీపాలువేయడం,దుర్గంధంతో పొంగి పొర్లుతున్న డ్రైనేజీలను తీయడం చేతగాని సర్కారు ఫోర్త్‌సిటీ పేరిట ఫోజులు కొట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 'రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి చందంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నరు. నగర ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే పట్టని ఆయన ఊహాజనిత నగరాన్ని ఉద్ధరిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నరు' అంటూ తీవ్రస్థాయిలోవిరుచుకుపడ్డారు.కే సీఆర్ హయాంలో 42 ఫ్లై ఓవర్లు, అనేక అండర్‌పాసులు నిర్మించి నగరవాసుల కష్టాలను గట్టెక్కించారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ సర్కారు 22నెలల్లో కనీసం ఒక్క ఇటుక పేర్చలేదు. చిన్న గుంత పూడ్చలేదు, ఉన్న రోడ్లను కూడా సక్కగా నిర్వహించడంలేదు. కానీ, అది కడతాం.. ఇది చేస్తాం' అంటూ ఉద్దెర మాటలు చెప్తూ కాలం వెళ్లదీస్తున్నదని దుయ్యబట్టారు. తన కుటుంబ సభ్యుల భూముల రేట్లు పెంచుకొనేందుకు ఫ్యూచర్ సిటీ ముసుగులో రియల్ దందా సాగుతుందని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ఎరువుల యుద్ధాలుకాంగ్రెస్ వస్తేనే కర్షకులకు కష్టాలు వస్తాయనే విషయం రేవంత్‌రెడ్డి 22 పాలనను చూస్తే ఇట్టే తెలిసిపోతుందని కేటీఆర్ దెప్పిపొడిచారు. తెలంగాణ రాకముందు ఎరువులు, యూరియా, విత్తనాల కోసం రైతులు చెప్పులను క్యూలైన్లు పెట్టే పరిస్థితి ఉండేదన్నారు. కానీ కేసీఆర్ ముందుచూపుతో పదేండ్ల పాలనలో ఏనాడు అలాంటి పరిస్థితులు రానీయలేదని స్పష్టం చేశారు. కానీ మళ్లీ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కగానే ఊరూరా ఎరువుల కోసం చెప్పుల జాతరలు కనిపిస్తున్నాయని, మహిళా రైతులు యూరియా బస్తా కోసం ముష్టియుద్ధా లు చేసే దారుణమైన పరిస్థితులు దాపురించాయని దుమ్మెత్తిపోశారు. రేవంత్ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు. 'రుణమాఫీ చేయలేదని రైతులు, పింఛన్లు పెం చలేదని వృద్ధులు, దివ్యాంగులు, రూ. 2,500 ఇవ్వలేదని మహిళలు, స్కూటీలు ఇవ్వలేదని యువతులు, ఉద్యోగాలివ్వలేదని నిరుద్యోగులు' ఇలా అందరూ ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత సర్కారుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అస్తిత్వ పతాకాను ఎగరవేసింది కేసీఆరేనాడు ఎన్టీరామారావు తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీ వీధుల్లో ఇనుమడింపజేశారని కేటీఆర్ కొనియాడారు. ఇది ఎవరూ కాదన్నా, ఔనన్నా ఇది ముమ్మాటికీ వాస్తవమని కుండబద్దలు కొట్టారు. అదే తరహాలో 14 ఏండ్లు పోరాడి, ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణ అస్తిత్వపతాకను, ఈ ప్రాంత సత్తాను హిమాలయ శిఖరాలకు తీసుకెళ్లారని స్పష్టం చేశారు. ఉద్యమస్ఫూర్తితో పాలన చేసి తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కిందని తేల్చిచెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారాయని ధ్వజమెత్తారు.స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంస్థానిక సంస్థలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ సంసిద్ధంగా ఉన్నదని కేటీఆర్ ప్రకటించా రు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థులు సత్తా చాటుతారని స్పష్టం చేశారు. అభయహస్తం, ఆరు గ్యారెంటీల పేరిట మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పంచాయతీలు, పరిషత్తులపై గులాబీ జెండా ఎగురుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులు పంచండిబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తున్నదని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ వచ్చిన ఫలితమే భవిష్యత్తులో తెలంగాణ దిశ, దశను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్‌లో మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఒక్కసీటు మినహా అన్నీ సీట్లను బీఆర్ఎస్ గెలుచుకున్నదని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు నాడు దక్కింది శూన్య హస్తమేనని ఎద్దేవా చేశారు. కార్యకర్తల కృషితోనే బీఆర్ఎస్ అఖండ విజయం సాధించిందని చెప్పారు. ఇప్పుడు ఇదే పద్ధతిలో రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కష్టపడి పనిచేయాలని ఉద్బోధించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డులను పంచిపెట్టి రేవంత్ సర్కారును ఎండగట్టాలని సూచించారు. మాగంటి గోపినాథ్ సతీమణి సునీతమ్మ విజయానికి అలుపెరగకుండా శ్రమించాలని దిశానిర్దేశం చేశారు.ప్రజాబలం ఉన్న ప్రదీప్‌చౌదరి, ఆయన అనుచరుల చేరికతో పార్టీబలం రెట్టింపైందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేతలు అబిద్ రసూల్‌ఖాన్, మహేశ్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఎన్ శ్రీనివాస్‌రావు, దీపక్ యాదవ్, మహేంద్రచౌదరి, పొట్లూరి కిరణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగపేటలో ఎన్నికలకు బ్రేక్!




ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు కారణంగా మండలంలోని 14 ఎంపీటీసీలు, 25 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, 230 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎన్నికల సంఘం తెలిపసుప్రీంకోర్టుకు వెళ్లిన షెడ్యూల్డ్, నాన్ షెడ్యూల్డ్ వివాదం ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు కారణంగా మండలంలోని 14 ఎంపీటీసీలు, 25 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, 230 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. 2006కు ముందు మంగపేటలోని 18 పంచాయతీల్లో రొటేషన్ పద్ధతిలో స్థానిక ఎన్నికలు జరుగుతూ వచ్చా యి. 2006లో మండలం మొత్తాన్ని షెడ్యూ ల్డ్ ప్రాంతంగా పరిగణించి 18 జీపీలను ఎస్టీలకే కేటాయించగా గిరిజనులు ఐదేండ్లుగా సర్పంచ్‌లుగా కొనసాగారు. అయితే 2013 లో రొటేషన్ పద్ధతిలో ఎంపీటీసీ ఎన్నికలు జరగగా, గిరిజనులు హైకోర్టు నుంచి స్టే తీసుకొచ్చి ఎంపీపీ ఎన్నికను అడ్డుకున్నారు.దీంతో గిరిజనేతరులు 2014లో మంగపేట షెడ్యూల్డ్ ఏరియా కాదని హైకోర్టును ఆశ్రయించినా పిటిషన్లు తిరస్కరణకు గురయ్యా యి. సుదీర్ఘ విచారణ అనంతరం 2023 జూలై 5న మంగపేట మండలం షెడ్యూల్డ్ ప్రాంతమేనని, 23 గ్రామాలు షెడ్యూల్డ్ పరిధిలోకే వస్తాయని హైకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. గిరిజనేతరులు ఈ తీర్పును సవాలు చేస్తూ 1950లో రాష్ట్రపతి జారీచేసిన షెడ్యూల్డ్ ట్రైబ్ ఆర్డర్‌లో మంగపేటలోని 23 గ్రామాలు లేవని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, వాదనలు విన్న కోర్టు 23 గ్రామాలను షెడ్యూల్డ్ ట్రైబ్‌గా పరిగణించొద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. సుప్రీంకోర్టులో ఈ కేసు తదుపరి విచారణ 2026 ఫిబ్రవరి 16న ఉన్నట్టు సమాచారం. 15 ఏండ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, ప్రస్తుతం కూడా నిర్వహించబోమని ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు నిరాశ చెందుతున్నారు.

# రిజర్వేషన్ జాబితాల్లో చిత్రవిచిత్రాలు



స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకానున్న రిజర్వేషన్లు పలువురికి కలిసిరానున్నాయి. ఊహించనివిధంగా వారిని సర్పంచ్, వార్డుమెంబర్ పదవులు వరించనున్నాయి. రాఘవాపురంలో సర్పంచ్‌గా తల్లి, వార్డుమెంబర్‌గా తనయుడు!స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకానున్న రిజర్వేషన్లు పలువురికి కలిసిరానున్నాయి. ఊహించనివిధంగా వారిని సర్పంచ్, వార్డుమెంబర్ పదవులు వరించనున్నాయి.ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన తల్లీ కొడుకులకు సర్పంచ్, వార్డుమెంబర్ పదవులు ఏకగ్రీవం కానున్నా యి. గ్రామ సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు, రెండోవార్డు మెంబర్ పదవి ఎస్సీ జనరల్ క్యాటగిరీకి రిజర్వ్ కావడంతో ఈ అవకాశం దక్కనున్నది. గ్రామంలో మొత్తం 478 మంది ఓటర్లు.. 8 వార్డులు ఉన్నాయి. అయితే, ఎస్సీ సామాజికవర్గానికి సంబంధించి ఒకే ఒక్క కుటుంబం గ్రామంలో ఉంటున్నది. దీంతో ఆ కుటుంబానికి చెందిన కాంపల్లి కోటమ్మ సర్పంచ్‌గా, ఆమె కుమారుడు కాంపల్లి దావీదు రెండోవార్డు మెంబర్‌గా ఏకగ్రీవమైనట్టేనని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మంగలితండాలో ప్రేమ పెండ్లి చేసుకున్న యువతికి సర్పంచ్ పదవి వరించనున్నది. తండాలో ఒకేఒక్క ఓటు ఉన్న బీసీ కులానికి రిజర్వేషన్ దక్కడంతో ఆమెను సర్పం చ్ పదవి వరించనున్నది. మంగలితండాకు చెందిన బానోత్ సైదులు నాయకన్‌గూడెంకు చెందిన జిల్లా అనితను పదేండ్ల క్రితం ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. వీరు ప్రస్తుతం మంగలితండాలో నివాసం ఉంటున్నారు. మంగలితండాలో సర్పంచ్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ అయ్యింది. దీంతో అనితకు అనివార్యంగా అవకాశం దక్కనున్నది. ప్రేమ వివాహం సర్పంచ్ పదవిని తెచ్చిపెట్టిందని, తండావాసులందరికీ సేవ చేస్తానని అనిత తెలిపారు

# జీహెచ్ఎంసీ ఉద్యోగులకు దసరా కానుక

**రూ.1.25 కోట్ల వరకు ఉచిత ప్రమాద బీమా**
**జీహెచ్ఎంసీ సిబ్బందికి ఉచితంగా భారీ ప్రమాద బీమా**
**కార్మికులకు రూ.30 లక్షల నుంచి**
**అధికారులకు రూ.1.25 కోట్ల వరకు కవరేజ్**
**పంజాబ్ నేషనల్ బ్యాంకుతో కీలక ఒప్పందం**
**సింగరేణి కార్మికుల బీమా స్ఫూర్తితో నిర్ణయం**
**ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత**
**కల్పించడమే లక్ష్యం**



దసరా పండుగ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తమ ఉద్యోగులకు భారీ శుభవార్త అందించింది. పారిశుద్ధ్య కార్మికుడి నుంచి ఉన్నతాధికారి వరకు అందరికీ వర్తించేలా, ఎలాంటి ప్రీమియం భారం లేకుండా రూ.30 లక్షల నుంచి రూ.1.25 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)తో జీహెచ్ఎంసీ ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల వినాయక నిమజ్జనం విధుల్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలు రేణుక ప్రమాదవశాత్తు మరణించిన ఘటన అందరినీ కలచివేసింది. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో తరచూ ప్రమాదాలకు గురయ్యే కార్మికులు, ఇతర సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఈ చొరవ తీసుకున్నారు.సింగరేణి సంస్థ తమ కార్మికులకు అందిస్తున్న బీమా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ పథకాన్ని రూపొందించారు. దీని ప్రకారం రూ.25 వేల లోపు వేతనం పొందే వారికి రూ.30 లక్షలు, రూ.25 వేల నుంచి రూ.75 వేల మధ్య జీతం ఉన్నవారికి రూ.50 లక్షలు ప్రమాద బీమా లభిస్తుంది. అలాగే, రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు వేతనం ఉన్నవారికి రూ.కోటి, రూ.1.50 లక్షలకు పైగా జీతం అందుకునే వారికి రూ.1.25 కోట్ల బీమా కవరేజీ వర్తిస్తుందని అధికారులు తెలిపారు.ఈ పథకంలో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే బీమా మొత్తంలో సగం పరిహారంగా అందుతుంది. ఒకవేళ విమాన ప్రమాదంలో మరణిస్తే బీమా మొత్తం రెట్టింపు అవుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో పండుగ వేళ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.

# దసరాకు బస్టాండ్లు కిటకిట



దసరాకు సొంత ఊరికి వెళ్లే ప్రయాణికులతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లు కిటకిటలాడాయి. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ నుంచి బయలుదేరే అన్ని బస్సులూ పరిమితికి మించి ప్రయాణిస్తున్నాయి.పల్లె వెలుగుల బస్సులను ఎక్స్‌ప్రెస్‌గా మార్చిస్పెషల్ బస్సుల పేరుతో అధిక చార్జీల వసూలుసరిపడా బస్సులు లేక ప్రయాణికులు అవస్థలు"దసరాకు సొంత ఊరికి వెళ్లే ప్రయాణికులతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లు కిటకిటలాడాయి. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ నుంచి బయలుదేరే అన్ని బస్సులూ పరిమితికి మించి ప్రయాణిస్తున్నాయి. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు.. దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్, ఎల్బీనగర్ బస్ పాయింట్లలో బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూశారు. వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు ఉప్పల్ క్రాస్‌రోడ్డులో భారీగా ఉండటంతో అందుకు తగిన సంఖ్యలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులతో జూబ్లీ బస్ స్టేషన్ కిక్కిరిసిపోయింది. బయలుదేరే అన్ని బస్సులూ పరిమితికి మించి ప్రయాణిస్తున్నాయి. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు.. దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్, ఎల్బీనగర్ బస్ పాయింట్లలో బస్సుల కోసం గంటల తరబడి మహబూబ్‌నగర్, కర్నూలు వైపు వెళ్లే ప్రయాణికులు ఆరాంఘర్ చౌరస్తాలో అవస్థలుపడ్డారు.ప్రధానంగా ఎల్బీనగర్, ఆరాంఘర్, ఉప్పల్ క్రాస్‌రోడ్డు, అల్వాల్‌లో బస్సుల కోసం చాలాసేపు ప్రయాణికులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టు బస్సులు ఏర్పాటు చేశామని చెప్పిన అధికారులు.. ఆ స్థాయిలో ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని పాయింట్లలో ఎంతకూ బస్సులు రాకపోవడంతో చాలామంది ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయించారు. జనం రద్దీని తట్టుకోలేక అత్యధికంగా కార్లలో ప్రయాణించేందుకు మొగ్గుచూపారు. హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లోని బస్టాండ్లు కూడా రద్దీతో కనిపించాయి. కొన్నిచోట్ల పల్లె వెలుగు బస్సులకు ముందు రంగులు మార్చి ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడిచారు. అధిక చార్జీలు వసూలు చేశారు. ప్రత్యేక సందర్భాలు, పండుగలకు అధిక చార్జీలు వసూలు చేస్తున్నామని ముందే ప్రకటించిన ఆర్టీసీ.. 'స్పెషల్ బాదుడు' ఆపలేదని ప్రయాణికులు మండిపడ్డారు. దూరంతో సంబంధం లేకుండా ప్రత్యేక బస్సుల్లో 50శాతానికి పైగా చార్జీలను వసూలు చేసినట్టు చెప్తున్నారు

# పండుగపూటా పస్తులేనా?

# ఆశ్రమ పాఠశాలల సిబ్బందికి 5నెలలుగా జీతాలు బంద్

బతుకమ్మ, దసరా ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకునే పండుగ. ఈ పండుగ పూట కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పస్తులు పెడుతున్నది కాంగ్రెస్ సర్కారు. ఎస్టీ గురుకులంలో ఇదే పరిస్థితిఎస్సీ సొసైటీలో వేతనాల్లేవ్‌పార్ట్‌టైం, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అగచాట్లు బతుకమ్మ, దసరా ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకునే పండుగ. ఈ పండుగ పూట కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పస్తులు పెడుతున్నది కాంగ్రెస్ సర్కారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 268 ఆశ్రమ పాఠశాలు ఉన్నాయి. అందులో 'రెగ్యులర్ ఉపాధ్యాయులు, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల(సీఆర్టీ)తో పాటు 340 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ప్రాతిపదికన పనిచేస్తున్నారు. 3 నుంచి 10వ తరగతి వరకు టీచింగ్ చేస్తున్నారు. ఒక్కో ఇన్‌స్ట్రక్టర్‌కు రూ.12వేల వేతనం కాగా, అందులో ఏజెన్సీ, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు పోగా చేతికి అందేది రూ.9వేలే. ప్రభుత్వం 6నెలలుగా నాన్‌టీచింగ్ స్టాఫ్ కామాటి, కుక్, సెక్యూరిటీ గార్డులకు సైతం వేతనాలు చెల్లించడంలేదు. ఇటీవల నిరసన కార్యక్రమాలను చేపట్టినా సర్కారు నుంచి కనీసం స్పందన లేదు. ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలోని గురుకుల పాఠశాలలు, కాలేజీలు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల్లో 2469 మంది కాంట్రాక్టు, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్, సబ్జెక్ట్ అసోసియేట్‌లుగా పనిచేస్తున్నారు. వారందరికీ 3 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. జీతాల చెల్లింపుకోసం అధికారులు, ప్రభుత్వానికి వినతిపత్రాలు ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ గురుకుల సొసైటీల్లోని సిబ్బందికి మాత్రం వేతన బకాయిలను విడుదల చేయకపోవడం గమనార్హం.5నెలలుగా ఆర్డర్లే లేవు..గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని గురుకుల సొసైటీల్లో పార్ట్‌టైం, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంబంధించి రెన్యువల్ ఆర్డర్స్‌ను ప్రభుత్వం జారీ చేయడంలేదు. ఏటా జూన్ నుంచి ఏప్రిల్ వరకు ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంది. మే నెలను మాత్రం మినహాయిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సొసైటీకి పార్ట్‌టైం, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ ఏడాదికి సంబంధించిన కంటిన్యూయేషన్ ఉత్తర్వులను ఇప్పటికీ జారీ చేయలేదు. దీంతో వేతనాలు చెల్లించేందుకు ఆర్థికశాఖ ససేమిరా అంటున్నది. నాలుగు నెలలుగా వేతనాలను నిలిపేసింది. ఈ నేపథ్యంలో వారు రోడ్డెక్కగా తప్పనిసరి పరిస్థితుల్లో 2నెలల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. కానీ రెన్యువల్ ఉత్తర్వులను మాత్రం ఇప్పటికీ జారీ చేయలేదు. దీంతో సదరు ఉద్యోగులు సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.24.59 కోట్ల బకాయిలు ఎప్పుడిస్తరు బీ ఎస్సీ గురుకుల సొసైటీ ఉద్యోగుల ఎదురుచూపులుసాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలోని టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి గత రెండేండ్లుగా డీఏ బకాయిలను ప్రభుత్వం చెల్లించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ డీఏను చెల్లిస్తున్నా సొసైటీ ఉద్యోగులు మాత్రం అందుకు నోచని దుస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన డీఏనే కాదు, గత డీఏ బకాయిలనూ వి వరకు గల డీఏ బకాయిలను 17 వాయిదాల్లో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్నిశాఖల్లో, గురుకులాల్లో బకాయిలను



యథావిధిగా చెల్లిస్తున్నారు. ఎస్సీ గురుకుల సొసైటీలో కేవలం 6 వాయిదాలను చెల్లిం చి ఆ తర్వాత నిలిపేసింది. ఒక డీఏ చెల్లింపునకు సొసైటీకి రూ.1.50కోట్ల చొప్పున ఇవ్వాల్సి ఉన్నది. డీఏ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వానికి, సొసైటీ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని సొసైటీ ఉద్యోగులు వాపోతున్నారు. అంతేగాకుండా వేతనాలు సైతం ఇష్టారీతిన జమచేస్తున్నారని, మొదటి తారీఖున జీతం పడిన దాఖలాలు లేకుండా పోయాయని మండిపడుతున్నారు. సొసైటీలోని ఉన్నతాధికారుల తీరుతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలు చెల్లించాలని, మొదటి తేదీనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 01 - 10 - 2025

# బట్టలు గ్యాస్ స్టౌపై మరకలు సులువుగా వదలట్లేదా చిటికెలో మాయం చేసే చిట్కా ఇదిగో



వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి.. మీరు ఎంత శుభ్రంగా ఉంచినా, వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి వంట చేసిన తర్వాత గ్యాస్ స్టవ్‌పై పేరుగు పోయిన మురికి ఎంత శుభ్రం చేసినా వదలడం లేదని తెగ హైరానా పడిపోతుంటారు. అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలను సులభంగా తొలగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎలాగంటే..

### బట్టలపై మరకలు,గ్యాస్ స్టవ్ మురికిని తొలగించడానికి ఉపయోగపడే చిట్కాలు ఇవే..

జీన్స్ నుంచి మరకలు, గ్యాస్ స్టవ్‌ల నుంచి మురికి, ఇస్త్రీ బోర్డుల నుంచి మరకలను సులభంగా ఎలా తొలగించాలో చిట్కాలను అందించే ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మరకలు వదిలించే సింపుల్ చిట్కాలు చూసేయండి.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

జీన్స్ మీద మరకలు ఉంటే, వాటిని స్క్రబ్ చేయడానికి డిటర్జెంట్ ఉపయోగించే బదులు, మరకలు ఉన్న ప్రదేశంలో కొద్దిగా బేకింగ్ సోడాను అప్లై చేసి, పైన సాదా కాగితాన్ని ఉంచి, ఇస్త్రీ బోర్డుతో కొద్దిగా వేడి చేయడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. గ్యాస్ స్టవ్ మీద గ్రీజు లేదా ఇతర మురికి ఉంటే, దానిపై సబ్బు నీరు పోసి, స్క్రబ్బర్ తో సున్నితంగా రుద్దడం ద్వారా మురికిని తొలగించవచ్చు. ఇస్త్రీ చేసేటప్పుడు ఫాబ్రిక్ రంగు ఇస్త్రీ బోర్డుకు అంటుకుంటే, ఇస్త్రీ బోర్డును కొద్దిగా వేడి చేసి, మరకపై ఆస్పిన్ టాబ్లెట్‌ను రుద్దడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలు, ధూళిని సులభంగా తొలగించవచ్చు.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

### డిజిటల్ ఫోటో ఫ్రేమ్

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫోటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫోటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

### పూలుజి

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

### మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?

**ఈ-కార్ట్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**

మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం.


# ఆరోగ్యానికి అసలైన నియమాలు ఎప్పుడు ఎలా తింటే మంచిదో తెలుసా




పతంజలి వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, బాల్కృష్ణ. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం విషయానికి వస్తే, గుండె జబ్బులు, ఊబకాయం మొదలైన వాటికి భయపడి ప్రజలు నెయ్యి, నూనెతో చేసిన వాటిని తినడం మానేస్తారు. అయితే ఆయుర్వేదం మన ఆహారంలో తగినంత నెయ్యి, నూనె ఉండాలని చెబుతుంది. నూనె, నెయ్యి ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని చెబుతున్నారు. మన శరీరం సరిగ్గా పని చేయాలంటే కొవ్వు కచ్చితంగా అవసరం అంటున్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఏ,డీ,ఈ, కే లను శరీరం గ్రహించేలా చేస్తాయి. ఇవి హార్మోన్ల ఉత్పత్తికి చాలా అవసరం. ఇవన్నీ మన చర్మాన్ని, మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. ఆచార్య బాలకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం.. ఎప్పుడూ తాజాగా తయారుచేసిన, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలని చెబుతున్నారు. ఇటువంటి ఆహారం రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అలాంటి ఆహారం సులభంగా జీర్ణం అవుతుందని అంటున్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని వేడి చేసి అస్సలు తినకూడదని అంటున్నారు. ఆహారం రుచి మాత్రమే కాదు, దాని రంగు, వాసన, వడ్డించే విధానం కూడా జీర్ణ రసాలను ప్రేరేపిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే, భోజనం చేసేప్పుడు మీ చుట్టూ ఉన్న పర్యావరణం కూడా అంలే అనుకూలంగా ఉండాలని చెబుతున్నారు. ఆహారాన్ని బాగా వడ్డించడం ఎంత ముఖ్యమో, మీరు కూర్చుని తినే వాతావరణం ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. అంటున్నారు. ఇందులో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది అంటున్నారు. ఇతరులతో కలిసి భోజనం చేయడానికి ప్రయత్నించాలని ఆయుర్వేదం చెబుతుంది. ఆహారాన్ని ఎల్లప్పుడూ ఏకాగ్రతతో తినాలి. భోజనం చేసేటప్పుడు వేరే దేనిపైనా దృష్టి పెట్టకండి. సింధూర్ నుండి బాలాకోట్ వరకు..భారత్ సత్తాను నిరూపించిన ఆపరేషన్స్ ఇకపోతే, ఆహారం తినే విధానానికి సంబంధించిన నియమాల గురించి మాట్లాడుకుంటే, ఆయుర్వేదం ప్రకారం, కాళ్లకు చెప్పులు, బూట్లు ధరించి ఎప్పుడూ తినకూడదు. ఆహారాన్ని గౌరవించడం మాత్రమే కాదు, పాదరక్షలు ధరించడం వల్ల పాదాల నుండి వేడి ఉత్పత్తి అవుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యం. చేతులు, కాళ్ళు కడుక్కుని, తుడుచుకున్న తర్వాతే ఆహారం తీసుకోవాలి. ముందుగా ప్రకృతికి ప్రార్థన చేసి కృతజ్ఞతలు తెలియజేయాలి. తినడానికి ముందు, 2-3 సిప్స్ నీరు త్రాగండి. ఇది గొంతు మార్గాన్ని క్లియర్ చేస్తుంది. మీరు ఆహారాన్ని మరింత సులభంగా తినగలుగుతారు. ఆహారాన్ని చేతులతో తినాలి. ఇది ఆహారం పట్ల ఆసక్తిని పెంచుతుంది. అప్పుడే మీరు వేడి, చలిని ఆస్వాదిస్తారు. నేలపై సౌకర్యవంతమైన స్థితిలో కూర్చుని మాత్రమే భోజనం చేయాలని చెబుతున్నారు. కానీ, నిలబడి, నడుస్తూ తినడం సరైనది కాదని అంటున్నారు. అలాగే, తినేటప్పుడు సంతోషంగా ఉండటం కూడా ముఖ్యం. ప్రతికూల భావోద్వేగాలు జీర్ణక్రియపై చెడు ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు.. ఇది జీర్ణ రసాల స్రావాన్ని అడ్డుకుంటుందని చెబుతున్నారు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అంతేకాదు.. మీరు ఎలాంటి వ్యాధులు లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే సమయానికి ఆహారం తీసుకోవడం ఉత్తమమని ఆయుర్వేదం చెబుతోంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సరైన సమయంలో క్రమం తప్పకుండా తినండి. దీనితో పాటు, గుర్తుంచుకోవలసిన మరికొన్ని విషయాలు కూడా ఉన్నాయి. మొదటిసారి తిన్న ఆహారం పూర్తిగా జీర్ణమైనప్పుడు, అంటే మీకు సరిగ్గా ఆకలిగా అనిపించడం ప్రారంభించినప్పుడు, అప్పుడు మాత్రమే ఆహారం తినండి. లేకపోతే, కడుపులో ఇప్పటికే ఉన్న జీర్ణం కాని రసం తాజా ఆహారంతో కలిసిపోతుంది. ఇది శరీర దోషాలను మరింత దిగజార్చి, మీ శరీరాన్ని వ్యాధులకు గురి చేస్తుంది. అందుకే మధ్యాహ్న భోజనం 12 నుండి 2 గంటల మధ్య తీసుకోవాలి. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. దీని కారణంగా అన్ని పోషకాలు లభిస్తాయి. ఆహారం నుండి శరీరానికి సరైన పోషకాలు అందేలా చూసుకోవడానికి, మీరు సరైన పరిమాణంలో తినడం ముఖ్యం. దీని కోసం, తినేటప్పుడు మీ కడుపులో మూడింట ఒక వంతు లేదా నాలుగో వంతు ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. ఇది ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. వాత కదలికను కూడా నియంత్రిస్తుందని పతంజలి వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ అంటున్నారు. వీటిని మీ రోజువారీ జీవితంలో అలవాటు చేసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు.

పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే... ఆహారం, ఆరోగ్యం ఒకదానికొకటి ప్రత్యక్షంగా దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం మాత్రమే కాదు..ఆహారానికి సంబంధించిన కొన్ని నియమాలను పాటించడం కూడా తప్పనిసరి అంటున్నారు.. పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. ఆయుర్వేదం ప్రకారం ఆహారం నాణ్యత సరిగ్గా ఉండటంతో పాటు, దాని పరిమాణం, మీరు తినే పరిస్థితులు కూడా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్నారు

# సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే



కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.

**1 / 5**

ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళు ్ళ చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.

**2 / 5**

ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.

**3 / 5**

అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.

**4 / 5**

సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.



# ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

**ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?**

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# వడ్డీరేట్లు పావు శాతం తగ్గించే అవకాశం!




రిజర్వు బ్యాంక్ తన ద్రవ్య పరపతి సమీక్ష సమావేశాన్ని ప్రారంభించింది. ఈ సారి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగాను, లేకపోతే పావు శాతం తగ్గించే అవకాశాలున్నాయనే అంచనాలువెలవడుతున్నాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్యపరపతి సమీక్ష కమిటీ తన మూడు రోజుల పాటు సమీక్షించి వడ్డీరేట్లను తన నిర్ణయాన్ని ఈ బుధవారం(అక్టోబర్ 1న) ప్రకటించనున్నది. ప్రారంభమైన ఆర్బీఐ ద్రవ్యపరపతి సమీక్షరిజర్వు బ్యాంక్ తన ద్రవ్య పరపతి సమీక్ష సమావేశాన్ని ప్రారంభించింది. ఈ సారి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగాను, లేకపోతే పావు శాతం తగ్గించే అవకాశాలున్నాయనే అంచనాలువెలవడుతున్నాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్యపరపతి సమీక్ష కమిటీ తన మూడు రోజుల పాటు సమీక్షించి వడ్డీరేట్లను తన నిర్ణయాన్ని ఈ బుధవారం(అక్టోబర్ 1న) ప్రకటించనున్నది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, దేశీయ ఎగుమతులపై అమెరికా 50 శాతం టారిఫ్‌ను విధిస్తూ తీసుకున్న నిర్ణయంపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రిజర్వుబ్యాంక్ మూడు విడతలుగా వడ్డీరేట్లను ఒక్క శాతం లేదా 100 బేసిస్ పాయింట్లను తగ్గించిన విషయం తెలిసిందే. ధరల సూచీ తగ్గుముఖం పట్టడం వల్లనే ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది.కానీ, ఆగస్టు నెలవారి సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. అమెరాకి ప్రతీకార సుంకాల విధింపు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సెంట్రల్ బ్యాంక్ వేచి చూసేదోరణి అవలంభించింది. అక్టోబర్ నెల సమీక్షలో ఆర్బీఐ తన రెపోరేటును యథాతథంగా 5.50 శాతంగా కొనసాగించే అవకాశం ఉన్నదని గోల్డ్‌మాన్ చాక్స్ తన నివేదికలో వెల్లడించింది. కానీ, డిసెంబర్ సమీక్షలో మాత్రం పావు శాతం తగ్గి 5.25 శాతానికి దించవచ్చని అభిప్రాయపడింది. ప్రస్తుత పండుగ సీజన్‌లో వడ్డీరేట్లను తగ్గిస్తే గృహ రుణాలు తీసుకునేవారు గణనీయంగా పెరుగుతారని హౌజింగ్.కామ్ సీఈవో ప్రవీణ్ శర్మ తెలిపారు. మరోవైపు, నూతన జీఎస్టీ అమలులోకి రావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయని, అక్టోబర్ నెలకుగాను ధరల సూచీ 1.1 శాతానికి పరిమితంకానున్నదని ఎస్బీఐ తన నివేదికలో వెల్లడించింది.ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఎస్‌సీ ముర్మురిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నర్‌గా శిరిష్ చంద్ర ముర్మును కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం డిప్యూటీ గవర్నర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం రాజేశ్వర్ రావు వచ్చే నెల 8న పదవీ విరమణ చేయనుండటంతో ఈ స్థానాన్ని ముర్ముతో భర్తి చేయనున్నది. ఈ నియామకానికి అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అక్టోబర్ 9న పదవీ బాధ్యతలు స్వీకరించనున్న ముర్ము..ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగనున్నారు. రిజర్వుబ్యాంక్ చట్టం 1934 ప్రకారం సెంట్రల్ బ్యాంక్‌లో నలుగురు డిప్యూటీ గవర్నర్లు ఉండనుండగా, వీరిలో ఇద్దరు ఆర్బీఐలో పనిచేసేవారికి అవకాశం ఉండగా, మరొకరు కమర్షియల్ బ్యాంకింగ్ రంగం నుంచి, మరొకరు ఆర్థిక వేత్తను నియమించుకోనున్నారు. ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌గా రాజేశ్వర్ రావు..సెప్టెంబర్ 2020లో మూడేండ్ల కాలానికిగాను నియమితులయ్యారు. ఆ తర్వాత రెండేండ్లపాటు ఆయన పదవికాలాన్ని పొడిగించింది

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1:1 బోనస్ షేరు




ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. రూ.5 ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటించిన బ్యాంక్‌ముంబై, ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.16,475 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.83,701 కోట్ల నుంచి రూ.99,200 కోట్లకు ఎగబాకింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి రూ.14,442 కోట్ల నిధులను వెచ్చించడంతో లాభాల్లో గండిపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి. మరోవైపు, వాటాదారులకు బ్యాంక్ శుభవార్తను అందించింది. 1:1 బోనస్ షేరును ప్రకటించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా శనివారం సమావేశమైన బ్యాంక్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతోపాటు రూ.5 ప్రత్యేక డివిడెండ్ చెల్లింపులు జరపనున్నట్లు వెల్లడించింది.

## బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే గరిష్ఠ ధర రూ.49 లక్షలు




దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు ధర రూ.46.90 లక్షల నుంచి రూ.48.90 లక్షల లోపు లభించనున్నది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ కారుపై మూడేండ్లు లేదా 40 వేల కిలోమీటర్ల వరకు మెయింటెనెన్స్ వర్క్ ప్యాకేజీని అందిస్తున్నది.

# ఏఐ ఫీచర్స్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36..




మధ్యాహ్నం 12 గంటలకు విడుదల కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్ మరో కొత్త మొబైల్ ఫోన్‌ను భారత మార్కెట్లోకి తీసుకువస్తున్నది. ఎఫ్ సిరీస్‌లో అత్యాధునిక ఏఐ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుంది. కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్ మరో కొత్త మొబైల్ ఫోన్‌ను భారత మార్కెట్లోకి తీసుకువస్తున్నది. ఎఫ్ సిరీస్‌లో అత్యాధునిక ఏఐ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుంది. 2023లో అందుబాటులోకి తీసుకొచ్చిన గెలాక్సీ ఎఫ్34 5జీకి కొనసాగింపుగా గెలాక్సీ ఎఫ్36 5జీ ఫోన్‌ను లాంచ్ చేస్తున్నది.గెలాక్సీ ఎఫ్34 మోడల్‌ను రూ.18,999లకు విడుదల చేసిన నేపథ్యంలో ఈ సరికొత్త ఎఫ్36 కూడా రూ.20,000 లోపే ఉండనుంది. దీంతో ప్రీమియం డిజైన్‌తో వస్తున్న ఈ మోడల్ చౌకైన 5% ఫోన్‌లలో ఒకటిగా మారనుంది. ఈ ఫోన్ 4ం128జీబీ, 6% స్టోరేజ్ ఆప్షన్‌లతో రెండు వేరియంట్లలో వస్తున్నది. ఎలక్ట్రిక్ బ్లాక్, మిస్టిక్ గ్రీన్, క్రిమ్సన్ రెడ్ అనే మూడు రంగుల్లో ఉండనుంది. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనుంది. లాంచ్ ఆఫర్లలో బ్యాంక్ డిస్కౌంట్లు, నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్‌బోనస్‌లుకూడాఉన్నాయి. ఫీచర్స్.. సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36 5%లో 6.46 అంగుళాల ిస్ప్లే ఉంది. ఇందులో120% రిఫ్రెష్ రేట్ ఉండటంతో వినియోగదారులు మృదువైన స్క్రోలింగ్, గొప్ప వీక్షణ అనుభవాన్ని పొందవచ్చు. ఈ ఫోన్‌లో సామ్‌సంగ్ ఇన్-హౌస్ ఎక్సినోస్ 1330 ప్రాసెసర్ ఉంది. ఇది శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. అదేవిధంగా మల్టీ టాస్కింగ్‌ను సులభతరం చేస్తుంది.ఎల్ఈడీ ఫ్లాష్‌తో 50ఎంపీ ప్రైమరీ, 8ఎంపీ అల్ట్రా, 2ఎంపీ మాక్రో కెమెరాలతో ఇందులో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 13ఎంపీ కెమెరా ఇచ్చారు. 1280 సామ్‌సంగ్ గ్జినోస్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 13 ఓఎస్ సపోర్ట్‌తో పనిచేస్తుంది. 6000% భారీ బ్యాటరీని కలిగి ఉంది.

## 48 గంటల్లో 2 లక్షల ఆర్డర్లు




ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. సామ్‌సంగ్ ఫోల్డబుల్ ఫోన్‌కు డిమాండ్ ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. కేవలం 48 గంటల్లోనే 2.1 లక్షలకు పైగా బుకింగ్‌లు వచ్చాయని పేర్కొంది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 ఎఫ్ఈ స్మార్ట్‌ఫ్లోను ఏడో జనరేషన్‌గా విడుదల చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్లు రూ. 89 వేలు మొదలుకొని రూ.2.11 లక్షల లోపు లభించనున్నాయి. వీటిలో జెడ్ ఫోల్డ్ 7 ప్రారంభ ధర రూ.1.75 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.2.11 లక్షలుగా నిర్ణయించింది. అలాగే గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 మాడల్ రూ.1.10 లక్షల నుంచి రూ.1.22 లక్షల లోపు లభించనున్నాయి. ఈ సందర్భంగా సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈవో జేబీ పార్క్ మాట్లాడుతూ..దేశీయంగా తయారైన ఈ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు

# బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా



అయితే ఇవి తప్పక తెలుసుకోండి. ఎ బంగారాన్ని తాకట్టు పెట్టి రుణంతీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. మన దేశంలో బంగారు ఆభరణాలకు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బంగారంపై ఎంతవరకురుణంపొందవచ్చు .?బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ %ూు౫% నిష్పత్తి గరిష్టంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్టంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయి.**రు**ణ చెల్లింపు నిబంధనలుబంగారంపై రుణం తీసుకునే ముందు, వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, చెల్లింపు నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు తదితర వివరాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆకర్షణీయమైన ఆఫర్‌కు ఆకర్షితులయ్యే ముందు, దానిలోని ప్రతి లైన్‌ను జాగ్రత్తగా చదవాలి. కొన్నిసార్లు కొన్ని పథకాలు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ వాటికి హైడింగ్ చార్జెస్ ఉంటాయి. కొన్నిసార్లు వడ్డీ పెరుగుతుంది. ఒక రోజు ఆలస్యమైతే భారీ జరిమానాలు ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా విశ్వసనీయ రుణదాత నుంచి రుణం తీసుకోవాలి. తక్కువ వడ్డీ రేట్లకు ఆకర్షితులై మోసపోవద్దు. చౌకగా కనిపించేది ఎల్లప్పుడూ చౌకగా ఉండదు.రుణం తీసుకున్న తర్వాత ధర మారితే..బంగారం ధరలు నిత్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. ధరల్లో కొద్దిగా తేడా ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ ధరల్లో భారీగా మార్పు జరిగితే మాత్రం మీరు తీసుకున్న లోన్‌పై ప్రభావం పడుతుంది. బంగారం ధర అధికంగా పెరిగితే మీరు అదే బంగారంపై మరి కొంత అదనంగా రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర అధికంగా తగ్గితే మీరు తీసుకున్న లోన్ మొత్తంలో అసలు కొంత చెల్లించాల్సి వస్తుంది.

## జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్




అపరిమిత 5%ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఆఫర్ కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు.యో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్ .. అపరిమిత 5%ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఆఫర్ కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు. కొత్త మొబైల్ పరికరాన్ని కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, అనుభవాన్ని పెంచే లక్ష్యంతో శక్తివంతమైన ప్రయోజనాలను అందిస్తుంది.

# వెండి ధగధగలు.. ఒకే రోజు కిలోకు రూ.5వేలు పెరిగిన ధర..!



బంగారం, వెండి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. బంగారం స్వల్పంగా.. పెరగ్గా వెండి మాత్రం భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. అమెరికా సుంకాల అనిశ్చితి మధ్య డాలర్ బలహీనపడింది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లోహాలపై ఆసక్తి చూపడంతో డిమాండ్ పెరిగింది. బంగారం, వెండి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. బంగారం స్వల్పంగా.. పెరగ్గా వెండి మాత్రం భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. అమెరికా సుంకాల అనిశ్చితి మధ్య డాలర్ బలహీనపడింది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లోహాలపై ఆసక్తి చూపడంతో డిమాండ్ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం వెండి ధర రూ.5వేలు పెరిగి కిలోకు రూ.1.15లక్షలకు చేరుకుంది. శనివారం కిలోకు రూ.4500 పెరిగిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.200 పెరిగి తులానికి రూ.99,570కి చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి రూ.200 పెరగడంతో రూ.99వేల మార్క్‌ను అందుకుంది. ఇల్ ఇండియా సరాఫా అసోసియేసన్ ధ్రువీకరించింది. కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి ఫ్యూచర్స్ రూ.2,135 పెరిగి కిలోకు రూ.1,15,136 రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఇంతలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజ౩%)లో ఆగస్టులో అత్యధికంగా ట్రేడ్ అయ్యే బంగారం కాంట్రాక్ట్ డెలివరీ ధర 10 గ్రాములకు రూ.518 పెరిగి రూ.98,336కి చేరింది. వెండి 14 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి దాదాపు 14 సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకుంది. బంగారం ప్రత్యామ్నాయంపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతుండడంతో వల్లే భారీగా పెరుగుదలకు కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచ సుంకాల ఉద్రిక్తతలు మళ్లీ మొదలవడంతో బంగారం ధరలు సానుకూల ధోరణిని చూస్తున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్, పరిశోధన విశ్లేషకుడు జతిన్ త్రివేది పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్, కెనడా, మెక్సికో వంటి వాణిజ్య భాగస్వాములపై అమెరికా అదనపు సుంకాలు విధించడం, డాలర్ ఇండెక్స్‌లో బలహీనపడడం కారణంగా బంగారంపై పెట్టుబడులు పెరిగాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి స్పాట్ 1.71శాతం పెరిగి ఔన్స్‌కు 39.02 డాల్లకు చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ స్వల్పంగా పెరిగి ఔన్స్‌కు 3,371.14 డాలర్లకు చేరుకుంది. జేఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లోని ఈబీజీ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ వైస్ ఊపందుకుందని.. త్వరలోనే ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకోబోతున్నాయని అన్నారు. పెరుగుతున్న టారిఫ్ అనిశ్చితి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఈటీఎఫ్ పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకుల నుంచి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో బంగారానికి కలిసి వస్తుందన్నారు. ఈ వారంలో యూఎస్ మార్కెట్‌లో పాల్గొనే వారంతా యూఎస్, యూకే సహా యూరప్ ప్రాంతంతో సహా ప్రధాన ఆర్థిక వ్యవస్థలకు చెందిన ద్రవ్యోల్బణం డేటా, రిటైల్ అమ్మకాలు, వినియోగదారులు మనోభావాలను నిశితంగా పరిశీలించనున్నారని.. ఇది బులియన్ ధరలకు దిశా నిర్దేశం చేస్తుందని వివరించారు



# సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా మూవీ.. ఆసక్తిగా టైటిల్!

జబర్దస్త్ కామెడీ షో ఫేమ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు లాంటి చిత్రాలతో మెప్పించాడు. తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. తన కెరీర్‌లో వస్తోన్న ఐదో చిత్రానికి హైలెస్సో అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈ నాలుగు భాషల్లోనూ రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా హీరోగా మారనున్నారు.

# థామ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న లేటెస్ట్ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ 'థామ'. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న 'థామ' నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ రాగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తుమ్మెరేనహుయే' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో రష్మిక లుక్ అండ్ డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తుమ్మెరేనహుయే సింగిల్ ఫుల్ సాంగ్ రేపు (సెప్టెంబర్ 29)న రాబోతున్నట్లు తెలుపుతూ.. 'లవ్ అండ్ హార్ట్ బ్రేక్ తర్వాత ప్రతీ అమ్మాయి యొక్క వాయిస్ సాక్షిగా చూడండి' అనే క్యాప్షన్ ఇచ్చారు. ప్రజెంట్ ఈ సాంగ్ ప్రోమో రష్మిక ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న ఈ మూవీ దీపావళి స్పెషల్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

# విక్రమ్‌తో సినిమా.. కథ విన్న తర్వాత రిజెక్ట్ చేశారు: డైరెక్టర్




కోలీవుడ్ నటుడు విక్రమ్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉన్నారు. ఆయనకు కథ నచ్చిందంటే అందులో నటించడానికి ఎంతవరకైనా వెళతారు. అయితే కథ ఆయనకు నచ్చాలి అంతే. వీరదీరసూరన్ చిత్రం తర్వాత విక్రమ్ ఇప్పటివరకు మరో చిత్రంలో నటించలేదు. అయితే పలు కథలు వింటున్నారు. అలా 96, సత్యం సుందరం చిత్రాల దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నటించనున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. అయితే అది కూడా సెట్ పైకి వెళ్లలేదు. అందుకు కారణాలను దర్శకుడు ప్రేమ్‌కుమార్ తెలుపుతూ.. తాను విక్రమ్ హీరోగా చిత్రం చేయాలని భావించినప్పుడు కథ రెడీ కాలేదని తెలిపారు. అయితే తన వద్ద ఉన్న రెండు కథలు సింగిల్ లైన్‌లను ఆయనకు వినిపించానని చెప్పుకొచ్చారు. అందులో విక్రమ్‌కు ఒక కథ నచ్చడంతో చేద్దామని కూడా చెప్పారు. దీంతో తాను పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి విక్రమ్ కు చెప్పగా ఆయన ఈ స్క్రిప్టు కాదు మీరు చెప్పిన ప్రేమకథా చిత్రం చేద్దామని మరోసారి చెప్పారు. అయితే ఓ చిత్రానికి కథను సిద్ధం చేసిన తర్వాత మరో కథను రెడీ చేయడానికి చాలా సమయం పడుతుందని విక్రమ్‌తో తాను చెప్పానన్నారు. దీంతో విక్రం హీరోగా చేయాల్సిన కథ అలా నిలిచిపోయిందని దర్శకుడు ప్రేమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఆయన మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ హీరోగా చిత్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఫహాద్ ఫాజిల్‌కు మలయాళంతో పాటు తెలుగు, తమిళంలోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన ఇటీవల వడివేలుతో కలిసి నటించిన మారిశన్ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో ఫాహత్ ఫాజిల్ నటించే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందన్నది గమనార్హం.



# ఇండస్ట్రీలో కొత్త రికార్డులు నమోదు చేస్తున్న ఓజీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా సినిమా 'ఓజీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదలైన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. స్టార్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రేక్షకుల అంచనాలను మించి తనదైన స్టైల్, పవర్ ఫుల్ యాక్షన్‌తో పవన్ కల్యాణ్ అలరించడంతో సినిమా మొదటి రోజే రూ.154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేసి, సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థ అధికారికంగా , 'ఓజీ' సినిమా నాలుగు రోజుల్లోనే రూ.252 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్టు పేర్కొంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేసి సంతోషం వ్యక్తం చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన 'ఓజీ' అమెరికాలో కూడా ప్రభంజనం సృష్టిస్తోంది. %వి%5 మిలియన్ (దాదాపు రూ.40 కోట్లు) కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఓజీ సినిమా ఓవర్సీస్ మార్కెట్లో పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కల్యాణ్ స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ లుక్, థమన్ సంగీతం, పవర్ఫుల్ బీజీఎం, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ గ్లామరస్ ప్రెజెన్స్, విలన్‌గా ఇమ్రాన్ హాష్మీ పవర్ ఫుల్ రోల్ సినిమాకి చాలా ప్లస్ అయ్యాయి. ఇక ఈ సినిమాలో ప్రముఖులు శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, రావు రమేష్, అభిమన్యు సింగ్, తదితరులు తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. వెన్నెల కిశోర్, కిక్ శ్యామ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు లాంటి వారు కూడా కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు ప్రస్తుత టాక్, కలెక్షన్లు చూస్తుంటే పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినిమాగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. సినిమా సక్సెస్‌తో అభిమానులు ఫుల్ జోష్‌లో ఉండగా, చిత్ర బృందం విజయోత్సవాలకు సిద్ధమవుతోంది. ఓజీకి సీక్వెల్ కూడా ఉంటుందని మేకర్స్ ప్రకటించగా , ఆ సీక్వెల్‌లో పవన్ కళ్యాణ్ నటిస్తారా, లేకుంటే వేరే హీరోతో మూవీని తెరకెక్కిస్తారా అన్నది చూడాలి.

# విలన్ పాత్రలో టాలీవుడ్ హీరోయిన్



టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ కొంతమంది హీరోయిన్లు ఒకటి లేదా రెండు సినిమాలతోనే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ పొడుగు కాళ్ళ సుందరి... హర్యానా నుంచి వచ్చి మన టాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ బ్యూటీ... గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి బంపర్ హిట్ సినిమాలు అందుకున్నారు. దీంతో తెలుగులో మరిన్ని అవకాశాలు ఆమెకు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో బాలీవుడ్ ఇండస్ట్రీ వైపు కూడా ఆమె వెళ్తున్నారు. ప్రస్తుతం ఫోర్స్ 3 సినిమాలో మీనాక్షి చౌదరి ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమా తర్వాత... మరో సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేందుకు మీనాక్షి చౌదరి సిద్ధమైనట్లు చెబుతున్నారు. బాలీవుడ్ లో తన సెకండ్ సినిమాలో విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు ఆమెతో చర్చలు జరుగుతున్నాయట. ఆ నెగిటివ్ పాత్ర చేస్తే.. మీనాక్షి చౌదరి కెరీర్ ఓ రేంజ్ కు వెళుతుందట. ఈ సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332